క్లుప్తంగా

ముల్కలపల్లి ఘటనపై ఏఎస్పీ విచారణ

గుర్రంపోడు : ముల్కపల్లి ఘటనపై ఏఎస్పీ రాములు నాయక్ మంగళవారం విచారణ చేపట్టారు. బాధిత కుటుంబ సభ్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబ సభ్యుల స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అనంతరం గ్రామస్తుల నుంచి వివరాలు సేకరించారు.

నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని నెల్లికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 29న నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆ ట్రస్ట్ ప్రతినిధి జీఎల్ఎన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్‌తోరావాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దాతల సహకారం అభినందనీయం

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు సహకారం అందించడం అభినందనీయమని ఎంఈఓ బలాజీనాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని రాయినిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, షూలను దాత కాకునూరి విజయ్‌కుమార్, రూ.4500 విలువ గల మైక్ సెట్‌ను ధూపాటి వెంకటేశ్వర్లు బహూకరించారు. ఈసందర్భంగా వారిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రాఘవేంద్రప్రసాద్, పాఠశాల హెచ్‌ఎం శ్రీధర్‌రెడ్డి, మందా రజిత, పొలగాని శ్రీనివాస్, నాగార్జునరెడ్డి, సీతారాం, వెంకటయ్య, విజయభాస్కర్, రాధా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

పెద్దవూర : విద్యుదాఘాతానికి గురై పాడి గేదె మృతి చెందిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితుడి వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మట్టపల్లి గురువారెడ్డి రోజులాగే తనకున్న గేదెలను మేపటానికి వెళ్లాడు. గేదెలు మేసుకుంటూ మండల కేంద్రంలలోని పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న సెల్ టవర్ వద్దకు వెళ్లింది. అక్కడ ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు గేదె తాకడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె రూ.95 వేల విలువ చేస్తుందని బాధిత రైతు లబోదిబోమన్నాడు. గేదెల పెంపకంతో జీవనాధారం పొందుతున్న తనను ప్రభుత్వం ఆదుకుని నష్టపరిహారం అందించాలని కోరారు.

ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు చేయిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

దేవరకొండ : పట్టణంలోని వివిధ జూనియర్ కళాశాలల్లో మంగళవారం అలిండియా స్టూడెంట్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపకార వేతనాలు పెండింగ్ లో పెట్టడంతో కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో విద్యారంగానికి ఒరిగిందేమి లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, కిరణ్, అనిల్, వంశీ, దినేష్, హరీష్ పాల్గొన్నారు.

మాడుగులపల్లిలో ఓపెన్ ఫోరం



మాట్లాడుతున్న ఏపీడీ నర్సింగ్‌రావు

వేములపల్లి(మాడుగులపల్లి) : మాడుగులపల్లిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులపై స్థానిక రైతు వేదిక ఆవరణలో మంగళవారం ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ నర్సింగ్‌రావు మాట్లాడుతూ పనుల్లో అవకతవకలు జరిగినా, నిర్లక్ష్యం వహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాల్లో హరితహారం, సెగ్రిగేషన్, కంపోస్ట్ ఎరువు వంటి వాటిపై రికార్డులను మెయింటేన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ విజిలెన్స్ అధికారి వేణుగోపాల్‌రావు, అధికారులు మహమ్మద్ ఫెూరి, గౌతమి, ఫసియొద్దిన్, ఎంపీడీఓ సంగీత, ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డి, బాలునాయక్, యాదగిరి ఉన్నారు.

'అమ్మ ఆదర్శం'తో మౌలిక వసతులు

- పాఠశాలల్లో మరుగుదొడ్లు, మంచినీరు, విద్యుత్, సౌకర్యాల కల్పన
- 30పాఠశాలలకు రూ 1.03కోట్లు మంజూరు
- ముమ్మరంగా సాగుతున్న పనులు



తేనపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన నల్లాలు

గుర్రంపోడు : అమ్మ ఆదర్శం పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూరుతున్నాయి. పాఠశాలల్లో గతంలో నిర్మించిన మరుగుదొడ్లు, మంచినీటి వసతుల మరమ్మతులకు గురికావడంతో నిరుపయోగంగా ఉన్నాయి. ఏటా అరకొరగా అందే స్కూల్ గ్రాంట్ నిధులు పాఠశాల నిర్వహణకే సరిపోక ప్రధానోపాధ్యాయులు మరమ్మతులు చేసే అవకాశం లేక అసౌకర్యాల మధ్యనే వాటిని వినియోగించేవారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే ప్రభుత్వం అమ్మ ఆదర్శ పథకం ద్వారా అవసరమైన పనులను గుర్తించి నిధులు మంజూరు చేసింది. మండలంలో 30పాఠశాలలకుగాను కోటి మూడు లక్షలు మంజూరుకాగా పనులు చివరిదశలో ఉన్నాయి. ఇప్పటికే కోయగూరవారి బావి, ఆరెగూడెం, వెంకటాపురం(కె) పాఠశాలల్లో మరమ్మత్తులు పూర్తయ్యాయి.

పక్కాగా అమ్మ ఆదర్శ కమిటీలతో పనులు

ప్రభుత్వం ఇటీవల సంఘబంధం గ్రామ విలేజ్ ఆర్గనైజర్‌లను పాఠశాలలకు చైర్మన్‌లుగా నియమించింది. పాఠశాల హెచ్‌ఎం కన్వీనర్‌గా ఉండి జాయింట్ ఖాతాలో ముందుగానే పాఠశాలలకు అడ్వాన్స్‌గా నిధులు ఖాతాల్లో జమచేయడంతో పనులు వేగవంతంగా సాగుతున్నాయి. పాఠశాలల్లో మరుగుదొడ్ల మరమ్మతులతోపాటు పాఠశాల పై కప్పుపై ఒవర్ హెడ్ ట్యాంకు నిర్మించి క్రింద సంపు, ఇన్‌వెల్ మోటారు, టైల్స్‌తో నీటి కుళాయిల సముదాయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అన్ని గదుల్లో కరెంటు సౌకర్యం, ట్యూబ్‌లైట్లు, కొత్త ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఎంపీడీఓ, ఏఈల పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి.

అసంపూర్తిగా 'మన ఊరు మన బడి' పనులు

గత ప్రభుత్వం గత రెండేళ్ల క్రితం మన ఊరు మన బడి క్రింద చేపట్టిన అభివృద్ధి పనులు చాలా పాఠశాలల్లో అసంపూర్తిగానే ఉన్నాయి. కొన్ని పనులు పూర్తికాగా చేసిన పనులకు కొన్ని చోట్ల బిల్లులు అందలేదు. ప్రస్తుతానికి మన ఊరు మన బడి క్రింద చేపట్టిన పనులకు సంబంధించి ఎలాంటి నిర్ణయం జరగకపోవడంతో పనులు అసంపూర్తిగా ఉన్నాయి. అమ్మ ఆదర్శ పనులు పూర్తయిన తర్వాత వీటిపై ప్రభుత్వం దృష్టి సారించే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

పనులు వేగంగా సాగుతున్నాయి



అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా సాగుతున్నాయి. పాఠశాలల చైర్మన్‌లుగా వీఓలను నియమించడం వల్ల మహిళా సంఘాలకు తమ ఊరి బడిని తామే బాగు చేసుకొనే అవకాశం లభించింది. దీంతో పాటు రెండు జతల యూనిఫాంలు కుట్టించే బాధ్యత మహిళా సంఘాలకు అప్పగించారు. తద్వారా సంఘాలు ఆర్థికంగా బలోపేతమవుతున్నాయి.

\- తరి ఉమారాణి, మండల సమాఖ్య అధ్యక్షురాలు

నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, చిత్రంలో సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్



సమావేశంలో పాల్గొన్న పారిశుద్ధ్య సిబ్బంది, అధికారులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీని తెలంగాణలోనే నంబరు వన్‌గా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని అధికారులు, సిబ్బందితో పాటు పారిశుద్ధ్య కార్మికులతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీలో గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలను తీసుకుంటామన్నారు. ఏమైన సమస్యలు ఉంటే రాత పూర్వకంగా రాసివ్వాలన్నారు. అదే విధంగా ఇప్పటి వరకు పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాల్సిన సబ్బులు, నూనె తదితర సామగ్రి ఇవ్వకుండానే ఇచ్చినట్లు రాసుకున్నారా అనే విషయంపై కూ సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ మున్సిపాలిటీ సిబ్బంది తెలియజేసినా ప్రతి సమస్యను పరిగణంలోకి తీసుకుంటామన్నారు. ఈ విషయంపై కమిషనర్‌తో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అదే విధంగా మున్సిపాలిటీలో ఆదాయం ఏ విధంగా పెంచుకోవాలో ఆలోచన చేయాలన్నారు. మున్సిపల్ అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, మండల తహసీల్దార్ హరిబాబు, మున్సిపల్ డీఈ వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, ఆర్ఓ కళ్యాణిలతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి

మిర్యాలగూడ : రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి కోరారు. మంగళవారం మిర్యాలగూడలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య లోపంతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. వెంటనే వైద్యాధికారులను గ్రామాలకు పంపించి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలన్నారు. కార్మికులను ఇబ్బందులకు గురి చేసేలా కేంద్రం తీసుకొచ్చిన నాలుగు చట్టాలను వెంటనే రద్దు చేయాలన్నారు. రైతుల పంట సాగుకోసం పెట్టుబడి సాయం కింద వెంటనే రైతుబంధు నిధులను విడుదల చేయాలన్నారు. అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్‌కార్డులు అందించాలన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, అంజాద్, లక్ష్మీనారాయణ, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో భాగస్వాములవ్వాలి



హాలియా : డిగ్రీ కళాశాల ప్రాంగణంలో చెత్తాచెదారం తొలగిస్తున్న ప్రిన్స్‌పాల్, విద్యార్థులు



దేవరకొండ : ఎన్ఎస్ఎస్ జెండాకు వందనం చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



చింతపల్లిలో శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

హాలియా : చదువుతో పాటు సామాజిక సేవలో విద్యార్థులు భాగస్వాములు కావాలని హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ గన్ శ్యామ్ అన్నారు. మంగళవారం డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవాటు చేసుకొని సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు.అనంతరం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణం, పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ప్రోగ్రాం అధికారులు సీహెచ్ రాజు, డాక్టర్ కాంతయ్య, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం సభ్యులు, విద్యార్థులు ఉన్నారు.

నాగార్జునసాగర్ : విద్యార్థులు బాల్యదశనుండే సేవాదృక్పథాన్ని పెంపొందించుకోవాలని యూనియన్‌బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ రాజు సూచించారు. జాతీయ సేవాపథకం ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భావి భారత నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం పతాకాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి చింతపల్లి వెంకటయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమలానెహ్రూ ఉయిడ్స్ లిటరసీ కో ఆర్డినేటర్ మత్స్యనాయక్, ప్రోగ్రాం ఆఫీసర్లు ప్రసన్నలక్ష్మి, అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : విద్యార్థులు చదువుతో పాటు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి అన్నారు. మంగళవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం)దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ ఎస్ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పృథు, అధ్యాపకులు మకటీలాల్, ఆరీఫా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

చింతపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం చైర్మన్ ప్రిన్సిపాల్ ధన్ రాజు మాట్లాడుతూ విద్యార్థుల ప్రథమ కర్తవ్యం విద్యాభ్యాసం అన్నారు. సామాజిక సేవ వారికి బాధ్యత అని, విద్యాభ్యాసానికి ఆటంకాలు లేకుండా సామాజిక సేవ చేయాలన్నారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ వాసు రాం మాట్లాడుతూ విద్యను ఆర్జించే వయస్సులో యువత సేవాభావం, దేశభక్తి అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధన్ రాజు, కిరణ్ కుమార్, రామస్వామి, వాసు రాం, లింగస్వామి, ప్రభాకర్ రెడ్డి, అంజయ్య, లావణ్య, కాంతయ్య, సురేష్, అండాలు,

బీజేపీ బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు



సభ్యత నమోదు చేస్తున్న బీజేపీ నాయకులు

చింతపల్లి : భారతీయ జనతా పార్టీ(బీజేపీ) బలోపేతమే లక్ష్యంగా సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు అన్నారు. మండలం కేంద్రంలో మంగళవారం విశేష్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వికసిత్ భారత్ సహకారం కావాలంటే బీజేపీని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమేష్ యాదవ్, అనిల్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వేన్నం శేఖర్, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ జహంగీర్, నాయకులు చెన్నయ్య, శ్రీశైలం, గజ్జ అభినవ్, రమేష్, ఆంజనేయులు, రవి, రాజు, విక్రమ్ సింగ్, మహేందర్, చెన్నయ్య పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



పారిశుద్ధ్య కార్మికులకు మందులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ నర్సింహ

దేవరకొండ : మున్సిపాల్టీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌లో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికులు వ్యక్తిగత ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. అనంతరం వైద్య సిబ్బంది కార్మికులకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భాస్కర్‌రెడ్డి, డాక్టర్లు విజయ, అలియా అంజుమ్, మున్సిపల్ అధికారులు శంకర్, సక్రు నాయక్, జగమంతు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో మళ్లీ పాము కలకలం

చందంపేట : నేరెడుగొమ్ము తహసీల్దార్ కార్యాలయ సెక్షన్ ఆఫీస్ గదిలో పాము మళ్లీ కలకలం సృష్టించింది. మంగళవారం ఉదయం సెక్షన్ ఆఫీస్‌లోకి పాము వచ్చింది. దీంతో అధికారులు, కార్యాలయానికి వచ్చిన కొంత మంది ఆ పామును కొట్టి చంపారు. ఇటీవల ఈ ఘటనలు తరచూ చోటుచేసుకుంటుండగా సిబ్బంది, కార్యాలయానికి వచ్చే ప్రజలు సైతం భయాందోళనకు గురవుతున్నారు. ఈ అంశంపై 'తహసీల్దార్ కార్యాలయంలో పాముల కలకలం' అనే శీర్షికతో సాక్షి దినపత్రిక కథనాన్ని సైతం ప్రచురించింది. ఇప్పటికైన అధికారులు స్పందించి కార్యాలయం సమీపంలో పేరుకుపోయిన చెత్తాచెదారం, తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించడం అందరి బాధ్యత



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ సతీశ్‌రెడ్డి, చిత్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులు

హాలియా : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడాకారులకు ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని హాలియా ఎస్ఐ సతీశ్‌రెడ్డి, మండల విద్యాధికారి బాలునాయక్ అన్నారు. భగత్‌సింగ్ జయంతి ఉత్సవాల సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాగార్జున సాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్, మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, పీడీ వెంకట్రాంరెడ్డి, పీఈటీలు రమేష్, పరమేష్, నరేష్, రాము, చంద్రం, కోటి, సురేష్, గిరి, ముత్తు, చందు, వర్షిత్, జానీ ఉన్నారు.

పౌష్టికాహారంతో రక్తహీనతకు చెక్



తిరుమలగిరి(సాగర్) : మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విజయలక్ష్మి



చందంపేట : విద్యార్థుల బరువును పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి

హాలియా : కూరగాయలు, ఆకుకూరలు సమృద్ధిగా తీసుకుంటే శరీరంలో రక్తహీనతను అరికట్టవచ్చని మండల ప్రత్యేక అధికారి, డీఈఓ భిక్షపతి అన్నారు. ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కేజీబీవీ పాఠశాల్లో నిర్వహించిన పోషణ మాసోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆడ పిల్లలు సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు హెచ్‌బీసీ టెస్ట్ చేసి సివియర్ మైండ్‌నార్మల్‌గా ఉన్న వారు గుర్తించి వారికి ఐరన్ టాబ్లెట్స్‌ను అందజేశారు. అంతకు ముందుగా డీఈఓ భిక్షపతి కేజీబీవీ స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలునాయక్, ఏసీడీపీఓ సువర్ణ, కేజీబీవీ స్కూల్ ప్రిన్స్‌పాల్ హైమావతి, సూపర్ వైజర్ సరిత, అంగన్‌వాడీ టీచర్లు కల్పన, పుష్ప, స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పోషకాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ పద్మ అన్నారు. మంగళవారం సీతారాంపురం సెక్టార్ పరిధిలోని నందిపాడు అంగన్‌వాడీ కేంద్రం–2లో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పోషకాహారం, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఎం. నాగమణి, ఆర్‌పీ లక్ష్మమ్మ, ఆశ వర్కర్ నాగమ్మలతో పలువురు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగార్జునసాగర్) : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు విజయలక్ష్మి, యాదమ్మలు అన్నారు. పోషణ్ అభియాన్‌లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ్ మాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు రమణ, పుష్ప, కళావతి, పాపమ్మ, ఏఎన్‌ఎం విజయ, ఉమాదేలవి, ఆశవర్కర్లు ఎల్లమ్మ, పాల్గొన్నారు.

కస్తూరిబాగాంధీ విద్యాలయంలో..

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో(కేజీబీవీ) మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కిశోర బాలికలకు రక్త పరీక్షలను నిర్వహించి హిమోగ్లోబిన్ శాతం ఎక్కువగా చిరు ధాన్యాలు, మొలకకట్టినవి ప్రతి రోజూ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నారాయణమ్మ, శోభ, రమాదేవి, మణేమ్మ, రేణుకలతో పాటు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులున్నారు.

చందంపేట : గ్రామాల్లో ప్రజలు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని మండల ప్రత్యేక అధికారి సామేల్ జాకోబ్ అన్నారు. మంగళవారం మండలంలోని ముర్పునూతల గ్రామాల్లో అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి మాట్లాడారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి కిరణ్, హెచ్‌ఎం హన్యానాయక్ పాల్గొన్నారు.

త్రిపురారం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అంగన్ వాడీ సూపర్ వైజర్ వెంకటమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నాయిపాలెం, దుగ్గెపల్లి, కంపాసాగర్ గ్రామాల్లో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అయా పాఠశాలలోని కిశోరా బాలికలకు వైద్యసిబ్బంది అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్లు పుష్పవతి, విజయ, ఏఎన్‌ఎం జ్యోతి, ఆశ, విజయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్ పదవి ఆర్యవైశ్యులకు కేటాయించాలి

మిర్యాలగూడ : మిర్యాలగూడ అవంతీపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఆర్యవైశ్యులకు కేటాయించాలని కోరుతూ పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు, రైస్ మిల్లర్స్, వ్యాపారస్తులు మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రముఖ రైస్ మిల్లర్ పారిశ్రామికవేత్త మాశెట్టి శ్రీనివాస్ సతీమణికి చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాశెట్టి శివ, గుంటూరు వెంకటేశ్వర్లు, కర్నాటి మట్టపల్లి, పైడిమర్రి సురేష్, పైడిమర్రి రంగనాథ్, కుక్కడపు రామ్మూర్తి, కర్నాటి లక్ష్మీనారాయణ, సంతోష్‌రెడ్డి, నీలా పాపారావు, రాములు పాల్గొన్నారు.

క్షేత్ర సందర్శనతో నైపుణ్యం పెరుగుతుంది



క్షేత్ర స్థాయి సందర్శనకు వెళ్తున్న విద్యార్థినులు

పెద్దవూర : విద్యార్థులు క్షేత్రస్థాయిలో నేరుగా సందర్శించడంతో నైపుణ్యం, మెలకువలు నేర్చుకోవడంతో పాటు ప్రత్యక్ష అనుభవం కలుగుతుందని కేజీబీవీ ప్రత్యేక అధికారిణి జ్యోత్స్న తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులు ఒకేషనల్ కోర్సుపై టైలరింగ్ శిక్షణలో భాగంగా క్షేత్ర స్థాయిలో అవగాహన కోసం 9,10వ తరగతి విద్యార్థినులు పెద్దవూరలోని స్పిన్నింగ్ మిల్లును సందర్శించారు. స్పిన్నింగ్ మిల్లులో పత్తి నుంచి దారాల వరకు ఎలా తయారు అవుతాయో సంబంధిత మిల్లు నిర్వాహకులు దగ్గరుండి విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఉపాధ్యాయురాలు కారె రజిత, ఉపాధ్యాయులు ప్రవంతి, వరలక్ష్మి శోభా, పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



పులిచర్ల ఎస్టీ హాస్టల్‌లో వంటలను పరిశీలిస్తున్న డీటీడీఓ రాజ్‌కుమార్

పెద్దవూర : ప్రభుత్వం వసతిగృహ విద్యార్థులకు అమలు చేస్తున్న మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి(డీటీడీఓ), మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని పులిచర్ల గ్రామ పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రం, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, ఎస్టీ హాస్టల్, ఆరోగ్య ఉపకేంద్రం, సెగ్రిగేషన్ షెడ్, వైకుంఠ ధామం, వన నర్సరీలను పరిశీలించారు. హాస్టల్, హైస్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించి మాట్లాడారు. గ్రామంలో పారిశుద్ధ్యం, శానిటేషన్, జ్వరాల కేసులు, డంపింగ్ యార్డు, గడ్డి కటింగ్ యంత్రాలను పరిశీలించారు. నీరు నిల్వ లేకుండా చూడాలని, క్లోరినేషన్ ప్రక్రియను చేపట్టాలని, తాగునీటి ట్యాంకులను శుభ్రపర్చాలని, మురుగు కాల్వలలో బ్లీచింగ్ ఫౌడర్ చల్లించాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి, పాఠశాల హెచ్‌ఎం సుదర్శన్, ఏఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

అడవిదేవులపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య ంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఎస్ఓ రామావత్ దస్రు అన్నారు. మంగళవారం మండలంలోని బాల్నేపల్లితో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, మండల ప్రజా ప్రరిషత్ పాఠశాలలు సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అదే విధంగా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మోహసిన్ బిన్ అహ్మద్, రాధ, కష్టారెడ్డి, రవికుమార్, ఉమ మహేశ్వర్‌లతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, తదితరులున్నారు.



వసతిగృహంలో నల్లాలు పరిశీలిస్తున్న అధికారులు

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



త్రిపురారం పీహెచ్‌సీలో రిజిస్టర్ పరిశీలిస్తున్న డీటీసీఓ కళ్యాణ్ చక్రవర్తి

త్రిపురారం : ప్రభుత్వ ఆస్పత్రులలో సిబ్బంది సమయ పాలన పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం చేసే వారిపై చర్యలు తప్పవని డీటీసీఓ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీటీసీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ రిజిస్టర్‌తో పాటుగా, సిబ్బంది హాజరును పరిశీలించారు. బ్లెడ్ టెస్ట్‌ల వివరాలు, డెంగీ కేసులు ఏమైనా నమోదయ్యాయా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శకంర్ నాయక్, పుట్ట గోపాల్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ వెంకన్న, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.